క్లుప్తంగా

‘మైహోం’కు పర్యావరణ పరిరక్షణ ఎక్సలెన్స్ అవార్డు



అవార్డు అందుకుంటున్న పరిశ్రమ ప్రతినిధి

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని మైహోం సిమెంట్ పరిశ్రమకు చెందిన వేపలమాధవరం లైమ్ స్టోన్ మైన్స్‌కు పర్యావరణ పరిరక్షణ ఎక్సలెన్స్ అవార్డు లభించినట్లు పరిశ్రమ అధికారులు తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీ లో జరిగిన కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మైనర్ మినరల్ ఇండస్ట్రీస్ అధికారుల చేతుల మీదుగా పరిశ్రమ ప్రతినిధులు అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేయడంతో ఈ అవార్డు లభించినట్లు మేళ్లచెరువు పరిశ్రమ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు తెలిపారు.

టీపీడీఎంఏ జాయింట్ సెక్రటరీగా ప్రవీణ్‌రెడ్డి



నేరేడుచర్ల : మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ డిగ్రీ అండ్ పీజీ మెనేజ్మెంట్ (టీపీడీఎంఏ) అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా జాయింట్ సెక్రటరీగా నేరేడుచర్లలోని అరబిందో డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో జరిగిన అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. కాగా, ప్రవీణ్ రెడ్డి అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడిగా, సూర్యాపేట జిల్లా జనరల్ సెక్రటరీగా పనిచేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. తన నియమకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

అన్ని రంగాల్లో రాణించాలి



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎస్ఐ పరమేష్

మేళ్లచెరువు : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎస్ఐ పరమేష్ ఆకాంక్షించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అండర్ -14, 17 బాల బాలికల వాలీబాల్ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. కాగా, 7 మండలాలకు చెందిన విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కె. వెంకటరెడ్డి, ఉపేందర్‌రావు, నారపరెడ్డి, నిర్వాహకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో బ్యాగులు, నోట్‌బుక్స్ పంపిణీ



విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ, పూర్వ హెచ్‌ఎం

హుజూర్‌నగర్ : యూత్ ఫర్ సేవా సంస్థ పేద విద్యార్థులకు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంఈఓ సైదానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని లింగగిరి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూత్ ఫర్ సేవా సంస్థ క్లస్టర్ కోఆర్డినేటర్ చిక్కుళ్ల చరణ్ ప్రసాద్ ఆధ్వర్యంలో పూర్వపు హెచ్‌ఎం చిక్కుళ్ల గోవింద్ ద్వారా రూ.12 వేల విలువ గల బ్యాగులు, నోట్ బుక్స్, కంపాస్ బాక్స్‌లు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం పెనుగొండ శ్రీనివాస్, హెచ్‌ఎం కొప్పుల బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు శివకుమార్, సీఆర్పీలు రమేష్, బ్రహ్మం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆగని స్థల వివాదం



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

మఠంపల్లి : మండలంలోని సుల్తాన్‌పూర్‌తండాలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఇటీవల ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దీంతో భవన నిర్మాణానికి గ్రామంలోని పాఠశాల వద్ద గల ప్రభుత్వ స్థలాన్ని అనువైనదిగా కొందరు గ్రామస్తులు ఎంపిక చేసి గ్రామ సభలో తీర్మానించారు. కానీ గ్రామానికి చెందిన మరోవర్గం.. స్కూల్ వద్ద గల స్థలంలో కార్యాలయం వద్దని మరొక స్థలంలో నిర్మించాలని పట్టుబట్టడంతో ఇటీవల ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఆ స్థలాన్ని శుక్రవారం ఎంపీడీఓ వెంకటాచారి పోలీసులతో కలిసి పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడారు. ఈ నేపథ్యంతో మళ్లీ ఇరువర్గాలు వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో మరోసారి స్థలాన్ని పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడుతామని చెప్పి ఎంపీడీఓ వెనుదిరిగి వెళ్లిపోయారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనం.. ప్రారంభానికి సిద్ధం



గుడిబండలో నిర్మించిన పంచాయతీ కార్యాలయ నూతన భవనం

కోదాడరూరల్ : మండలంలోని గుడిబండలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. పాత గ్రామపంచాయతీ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి.. ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.20 లక్షలను మంజూరు చేయించారు. దీంతో గత ఏడాది డిసెంబర్ 15న భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం భవన నిర్మాణం పూర్తవడంతో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణంతో పంచాయతీ సిబ్బందితో పాటు ప్రజల ఇబ్బందులు తప్పనున్నాయి. పెంకులతో నిర్మించిన పాత పంచాయతీ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో వర్షాకాలం సీజన్‌లో భవనం కురిసి రికార్డులు, సామగ్రి తడిసేవి. సిబ్బంది కూడా పాత భవనంలో బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామ నాయకులు, అధికారులు నూతన భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడంతో ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించారు. నూతన పంచాయతీ కార్యాలయం నిర్మించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా, గుడిబండలో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని వారం రోజుల్లో ప్రారంభించి ప్రజలకు అందుబాటులో తీసుకురానున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ జి. రాము తెలిపారు.

అందుబాటులోకి ఇంకెప్పుడు !



చిలుకూరులో నిర్మించిన ఇందిరమ్మ నమునా ఇల్లు

చిలుకూరు : ఇందిరమ్మ ఇంటి నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు చిలుకూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం పక్కన గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ నమునా ఇల్లు నిరుపయోగంగా ఉంది. నమూనా ఇల్లు నిర్మాణం పూర్తయి నాలుగు నెలలు గడుస్తున్నా ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావడం లేదు. ఇంటిని కాంట్రాక్టర్ మండల గృహ నిర్మాణ శాఖకు అప్పగించాల్సి ఉన్నా నేటికీ అతీగతీ లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇందిరమ్మ నమునా గృహాన్ని ప్రారంభించి గృహ నిర్మాణ శాఖకు అప్పగించి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

న్యాయవాది అరెస్టు అప్రజాస్వామికం



కోర్టు ఆవరణలో నిరసన తెలుపుతున్న బార్ అసోసియేషన్ సభ్యులు

హుజూర్‌నగర్ : శాంతియుతంగా నిరసన తెలుపుతున్న న్యాయవాదిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని న్యాయవాదులు అన్నారు. న్యాయవాదులపై దాడులను ఖండిస్తూ శుక్రవారం హుజూర్‌నగర్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి దీక్షను భగ్నం చేసి అతడిని అదుపులోకి తీసుకోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నాగర్ కర్నూల్, నాంపల్లి బార్ అసోసియేషన్‌ల సభ్యులైన సాయికుమార్, హనుమాన్ నాయక్‌లపై ప్రతివాద కక్షిదారులు భౌతిక దాడికి పాల్పడి గాయపరచడాన్ని తీవ్రంగా ఖండించారు. తమ విధులు బహిష్కరణకు సహకరించాలని కోరుతూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనాలకు బార్ అసోసియేషన్ చేసిన తీర్మాన కాపీలను అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చనగాని యాదగిరి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో వనమహోత్సవం



కోదాడ: బాలుర పాఠశాలలో వనమహోత్సవంలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

కోదాడ : విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలన్న బాధ్యత తీసుకోవాలని మండల విద్యాధికారి సలీం షరీఫ్ కోరారు. శుక్రవారం కోదాడ బాలుర పాఠశాలలో వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. పాఠశాలలో ఔషధ మొక్కలు, బడితోటను పెంచుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, సమభావన సంఘాల మహిళలు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీలో ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.అశోక్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని లింగగిరి రోడ్డు, మేళ్లచెరువు రోడ్డులో కూడలి వద్ద రోడ్ల వెంట వేసిన చెత్తను శుభ్రం చేసి డంపింగ్ యార్డ్‌కు తరలించారు. పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ పద్మ, వార్డు ఆఫీసర్ మమత, హరీష్, నరసింహ, కంప్యూటర్ ఆపరేటర్ సైదులు, జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈత మొక్కలను సంరక్షించాలి

- జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష



నేలమర్రిలో ఈత మొక్కలను పరిశీలిస్తున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష

మునగాల : మండలంలోని నర్సింహులగూడెం, నేలమర్రి గ్రామాల్లో ఈత సొసైటీల ఆధ్వర్యంలో నాటిన ఈత మొక్కలను నూరుశాతం సంరక్షించాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ డి.శిరీష కోరారు. శుక్రవారం ఆమె ఆయా గ్రామాల్లో పర్యటించి నాటిన ఈత మొక్కలను పరిశీలించి మాట్లాడారు. మొక్కల సంరక్షకుడిని నియమించాలని గ్రామపంచాయతీల కార్యదర్శులు ఉదయ్, సంతోష్‌కు సూచించారు. అనంతరం వెంకట్రాంపురం గ్రామ పరిధిలోని మ్యాజిక్ సోపిట్, బోర్‌వెల్ రీచార్జి స్ట్రక్చర్‌ను సందర్శించారు. అన్ని గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను అక్టోబర్ రెండవ తేదీ వరకు చేపట్టాలని ఎంపీడీఓ, ఎంపీఓకు ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, ఎంపీఓ నరేష్, ఈజీఎస్ ఏపీఓ యు.శైలజ, ఈసీ జి.కళ్యాణ్, టెక్నికల్ అసిస్టెంట్ ఎం.రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎస్.శ్రీనివాస్, కళ్యాణి, వసంత, పంచాయతీ కార్యదర్శులు సంతోష్, ఉదయ్, జ్యోతి పాల్గొన్నారు.

నందీశ్వరుడికి పంచామృతాభిషేకం



నందీశ్వరుడికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం బహుళ త్రయోదశి పర్వదినం సందదర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రనామార్చన, మహాలింగార్చన, పుష్పార్చన, మహానివేదన, మంగళనిరాజనం, తీర్థప్రసాద వినియోగం గావించారు. సాయంత్రం ప్రదోష సమయంలో నందీశ్వరుడికి పంచామృతాభిషేకం జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ఎస్.శంభిరెడ్డి, ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కమిటీ సభ్యులు, అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ, సిబ్బంది కొండారెడ్డి, నర్సింహారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

స్వర్ణభారతి సేవలు అభినందనీయం



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు

కోదాడరూరల్ : పేద ప్రజలకు స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు అన్నారు. శుక్రవారం పట్టణంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పితృ మహాలయ పక్షాల సందర్భంగా రాయపూడి నాగేశ్వరరావు, ఉదయలక్ష్మి, హిమబిందు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పందిరి సత్యనారాయణ, చీదెళ్ల హనుమంతరావు, బండారు శ్రీనివాసరావు, ఓరుగంటి కిట్టు, శంకర్‌రావు, బ్రహ్మం, శ్రీను, హైమావతి, యాధా సుధాకర్, రాయపూడి కుటుంబసభ్యులు ఉన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



నేరేడుచర్ల : పెంచికల్‌దిన్న పీహెచ్‌సీలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

మునగాల : వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మునగాల, రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ పి.రవీందర్, వినయ్‌కుమార్ కోరారు. స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మునగాల, రేపాల పీహెచ్‌సీలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. రేపాల పీహెచ్‌సీలో కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో 51 మందికి వైద్యపరీక్షలు చేశారు. మునగాల పీహెచ్‌సీలో చెవి, ముక్కు, గొంతు నిపుణురాలు డాక్టర్ ఆయూషాతిమాచే.. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రేపాల వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి బి.భాస్కర్‌రాజు, హెల్త్ సూపర్‌వైజర్ బి.జయమ్మ, నర్సింగ్ అధికారి సునీత, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, ఫార్మసిస్టు శాంతయ్య, ల్యాబ్ టెక్నీషియన్ ఫణీంద్ర, ఏఎన్‌ఎం పద్మ, ఆశాలు జ్యోతి ,రమణ, మునగాల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రవీందర్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, నర్సింగ్ ఆఫీసర్స్ జ్యోతి, మానస, ఫార్మసిస్టు స్వాతి, ల్యాబ్ టెక్నీషియన్ కోట సతీష్, హెల్త్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.


మహిళలకు వైద్యపరీక్షలు

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య మహిళ- శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా 109 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారిని సామశ్రీ తెలిపారు. మహిళలకు డాక్టర్ శ్రావణి, చిన్న పిల్లలకు డాక్టర్ రూఫస్ రాజ్‌కుమార్ వైద్య పరీక్షలు చేశారు. అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు.

పిల్లలకు వైద్య శిబిరం

గరిడేపల్లి : ఆరోగ్యవంతమైన మహిళ – శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పిల్లల కోసం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ రాజ్‌కుమార్ పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. మందులు అందజేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి మాట్లాడుతూ.. నరేష్ చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయించాలన్నారు. సూపర్‌వైజర్ అంజయ్యగౌడ్, వెంకటరమణ, యశోద, రేవతి, అంజలి పాల్గొన్నారు.

పాఠశాలకు సీసీ కెమెరాలు, వాటర్ ఫిల్టర్ అందజేత



పాఠశాలకు సీసీకెమెరాలు అందజేస్తున్న దాతలు

నడిగూడెం : మండలంలోని తెల్లబల్లిలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బాలానగర్ డీసీపీ కొల్లు సురేష్ సౌజన్యంతో ఖమ్మంకు చెందిన బత్తినేని రాకేష్, బత్తినేని ప్రకాష్‌ల దాతృత్వంతో శుక్రవారం రూ.75 వేల విలువ గల సీసీ కెమెరాలు, వాటర్ ఫిల్టర్ బహూకరించారు. ఈ సందర్భంగా దాతలను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, మాజీ సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

హామీలు అమలు చేసేవరకు ఉద్యమం ఆగదు

నేరేడుచర్ల : గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు ఉద్యమం ఆగదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు దూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవలంబించిన విధానాలనే కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తోందని ఆరోపించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్, గండమళ్ల నవీన్, మచ్చ సందీప్ తదితరులు ఉన్నారు.

అందుబాటులో కూరగాయల విత్తనాలు

గరిడేపల్లి: మండల పరిధిలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో కూరగాయల విత్తనాలు, పూల మొక్కల నారు అందుబాటులో ఉందని కేవీకే శాస్త్రవేత్త నరేష్ శుక్రవారం తెలిపారు. టమాట, వంగ, పచ్చిమిరప, బంతినారు, పెరటితోట కూరగాయ విత్తనాల కోసం రైతులు కేవీకే గడ్డిపల్లిలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు బుకింగ్ చేసుకోవాలని కోరారు.

సైదయ్య మృతి బాధాకరం

మునగాల : మండలంలోని తాడువాయి పీఏసీఎస్ మాజీ చైర్మన్ తొగరు సీతరాములు తండ్రి తొగరు సైదయ్య శుక్రవారం మండలంలోని వెంకట్రాంపురంలో అనారోగ్యానికి గురై మృతి చెందారు. సైదయ్య మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సైదయ్య మృతి బాధాకరమని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మాజీ జెడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు, పార్టీ నాయకులు ఉడుం కృష్ణ, దొంగరి శ్రీనివాస్, ఎల్‌పీ.రామయ్య, వెంకన్న, అలీబాబా ఉన్నారు.

సైదయ్య మృతికి సంతాపం..

తొగరు సైదయ్య మృతి పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ మండల నాయకులు కొప్పుల జైపాల్‌రెడ్డి, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, వేనేపల్లి వీరబాబు, కోటయ్య, సాయి పాల్గొన్నారు.

రాములుకు నివాళి

కోదాడరూరల్ : మండలంలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు రాములు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు



మోతె : సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు



నేరేడుచర్లలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, తదితరులు

మోతె : విద్యార్థులను గుణాత్మక విద్యనందించి మంచి భవిష్యత్ రూపొందించడంలో ఉపాధ్యాయులు మార్గదర్శకులని ఎంపీడీఓ ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం 19 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతి ఉపాధ్యాయుడికి ప్రశంసా పత్రం, మెమొంటో అందజేశారు. ఎంఈఓ కే.గోపాల్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ, యుటీఎఫ్, టీపీటీయూ, డీటీఎఫ్, టీపీయూఎస్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంకటరెడ్డి, పరమేష్, సంగెం వీరయ్య, శీనయ్య, ఎం.శంకర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం..

నేరేడుచర్ల : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడారం, దిర్శించర్ల, నేరేడుచర్ల, చింతకుంట్ల ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులు నారాయణమ్మ, జె. శ్రీనివాస్, ఎ.అశోక్, రామ్మూర్తి, బికోజీ, రవికుమార్, గోపి, తేజస్విని, సరిత, ఆమ్రాన్, తదితరులను మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణరెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురగి సైదులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్ శ్రీనివాస్‌రావు, బాలు, పరశురాములు, రవీందదర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనయ్య, సైదులు, అక్కయ్య, బాలు తదితరులున్నారు.


నడిగూడెం : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నడిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మండల స్థాయిలో ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ, తహసీల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, మండల విద్యాధికారి ఉపేందర్‌రావు, సీఆర్పీలు నందిగామ రామారావు, రాజుల గురుస్వామి, గోవర్ధన్, నాగరాజు, రాజశేఖర్‌రెడ్డి, అంజన్ పాల్గొన్నారు.

పొనుగోడులో..

గరిడేపల్లి : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన మండలంలోని పొనుగోడు ప్రాథమిక పాఠశాల టీచర్ మేకల సందీప్‌తో పాటు పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను శుక్రవారం నేరేడుచర్లకు చెందిన వాసవి క్లబ్, కన్యకా పరమేశ్వరి సేవా కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు నరసకుమారి, సందీప్, సీహెచ్.వెంకటరెడ్డి, బి.కోటేశ్వరరావు, సుధాకర్, రాజశేఖర్, పురుషోత్తంను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కందిబండ శ్రీనివాసరావు, రాచకొండ శ్రీనివాసరావు, ఊటుకూరు నటరాజ్, ఉప్పల పుల్లయ్య, చెరుకు రాము తదితరులు పాల్గొన్నారు.



నడిగూడెం : ఎంపీడీఓ కార్యాలయంలో సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు



గరిడేపల్లి: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వాసవి క్లబ్, కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ సభ్యులు

పోషకాహారం అందించాలి

హుజూర్‌నగర్ : చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఏసీడీపీఓ లిఖిత అన్నారు. పోషణ అభియాన్ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం హుజూర్‌నగర్‌లోని 6, 10 అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల తల్లిదండ్రులు, సంరక్షకులకు అనుబంధ పోషకాహార వంటకాల తయారీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్ అందించవద్దని చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సోమమ్మ, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, గోవర్ధని, చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

గరిడేపల్లి : పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని అంగన్‌వాడీ టీచర్ పోకల వెంకమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని గానుగబండ గ్రామంలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. గర్భిణులు, బాలింతలు ఆహారం తీసుకోవడంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. స్థూలకాయ నివారణ, చక్కెర, నూనె వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈద మమత, జక్కంపూడి గోపి, ఉమామహేశ్వరి, పాలేల్లి అంకు, షేక్ ఇమాంబి, కుర్రు గోపయ్య, ఈద అక్కమ్మ, సైదాబి, పీర్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇన్వర్టర్ అందజేత

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని శ్రీవిజయదుర్గ ఆలయానికి శుక్రవారం వ్యాపారులు యాద అనిల్, యాద శేఖర్ రూ. 20 వేల విలువ గల ఇన్వర్టర్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం చిన వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ సూరిబాబు, భువనగిరి అంజయ్య, కొణతం రాంరెడ్డి, కట్టా గణేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

మఠంపల్లి : సూర్యాపేట, కోదాడలోని కార్మిక సంక్షేమ మండలి కార్యాలయాల ఎదుట ఈనెల 23వ తేదీన భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్‌మియా, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ నాగుల్‌మీరా, కందుల నాగలక్ష్మి కోరారు. శుక్రవారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో సంఘం మండల నాయకులు లక్‌పతి, సక్రు నాయక్, పద్మ, సరిత, లలిత తదితరులున్నారు.

కార్మికుడి మృతికి సంతాపం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన మార్బుల్ వర్కర్ చిట్యాల యల్లయ్య శనివారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. సంఘం నాయకులు వై.సోమయ్య, రాజు, అంజయ్య, నరేష్, రామకృష్ణ, నాగుల్‌మీరా, రాజు, రాముడు, సైదులు, వెంకటేశ్వర్లు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం

మునగాల : రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో పలువురు ఎరువుల డీలర్లు యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరకు విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా యూరియాను పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని కోరారు.

విద్యార్థులకు అవగాహన

నడిగూడెం : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం బాలికా చైతన్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ చైతన్య మాట్లాడారు. సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.వాణి, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్, వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.